


18వ వసంతంలోకి

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శనివారం 18 జనవరి 2025 పేజీలు 8

## గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ పాలక వర్గం

# ప్రమాణ స్వీకారోత్సవం

- నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్
- పాల్గొన్న పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు- కార్పొరేషన్ ఛైర్మన్లు-మేయర్లు కార్పొరేటర్లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, వైస్ ఛైర్మన్ కావలి చంద్రశేఖర్‌తోపాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు షేక్ మహ్మద్ మునీర్ అహ్మద్,కుర్వ పాండు,జె. లక్ష్మారెడ్డి, బండారి శంకర్,బొక్కా ప్రహ్లాద్‌రెడ్డి,మహ్మద్ అబ్దుల్ వసీం,ఏ.గణేష్‌రెడ్డి, కె. మధుసూదన్‌రెడ్డి,గొంగడి ఓం ప్రకాష్‌రెడ్డి,ముంగి రఘుపాల్‌రెడ్డి,కె. జగన్నాథ్‌రెడ్డి,ఆర్. వెంకట్‌రెడ్డి, సభ్యులు హైదర్షాకోట్ పి.ఏ.సి. ఎస్.ఛైర్మన్,మార్కెటింగ్ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్,హార్టికల్చర్ జాయింట్ డైరెక్టర్,జి.హెచ్.ఎం.సి. మేయర్‌ల పాలకవర్గం ప్రమాణ స్వీకరోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ విచ్చేసి,నూతన పాలకవర్గం ప్రతినిధు లందరు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకరాన్ని మార్కెట్ కమిటీ సెక్రెటరి శ్రీనివాస్ ప్రత్యేకంగా నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ పాలక వర్గంచేత ప్రమాణం చేయించారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ గుడిమల్కాపూర్ వ్యవసాయ మిగతా 2లో

## పెండింగ్ పనులను

# త్వరగా పూర్తి చేయాలి

**మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి**



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన, కమీషనర్ సాబేర్ అలి, ఎస్.ఈ సత్యనారాయణ, ప్రగతి నగర్ ప్రాంత సంబంధిత కార్పొరేటర్లు, ఆయా విభాగాల అధికారులతో కలిసి సాధారణ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతి నగర్ ప్రాంతంలో ఆయా డివిజన్లలో పలు నిర్మాణ అభివృఎద్ధి పనులు, కావాల్సిన మౌలిక సదుపాయాలు, వసతులు, కావాల్సిన నిధులు, పెండింగ్ దశలో ఉన్న పలు అభివృఎద్ధి పనులు, వాటి పూర్తి వంటి కీలక అంశాలపై ప్రజాప్రతినిధుల సలహాలు సూచనలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, వెంకట రామయ్య, శ్రీరాములు, ఇంద్రజిత్ రెడ్డి, సత్యవాణి, పైడి మాధవి, గంగెయ్యాల శ్రీనివాస్ యాదవ్, మెండెం సుజాత, లక్ష్మి కుమారి, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గౌతంనగర్ ఆర్‌యుబీ నిర్మాణానికి

# ప్రజలందరూ సహకరించాలి





**యజమానులకు నష్టం లేకుండా ఆర్‌యుబీ స్థల సేకరణ**

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి రైల్వేస్టేషన్ సమీ పంలోని గౌతంనగర్ రైల్వే గేట్ వద్ద ఆర్ యుబీ నిర్మాణ పనుల కోసం సమీపంలో ఉన్న స్థల యజమానులకు ఎలాంటి ఇబ్బం ది లేకుండా స్థల సేకరణ చేస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హమీనిచ్చారు. శుక్రవారం ఆయన, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్, జీహెచ్ఎం సీ, విద్యుత్, జలమండలి తదితర శాఖల అధికారు లతో కలిసి గౌతంనగర్ రైల్వే గేట్ వద్ద పర్యటించి, సేకరించాల్సిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గౌతం నగర్ ఆర్ యుబీ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతా యని తెలిపారు. దీని కోసం అవసరమైన స్థలం సేకరణ విష యంలో నివాసితులకు ఎలాంటి నష్టం జరగకుండా, అధికారు లు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. అంతకు ముందు స్థానికులు మాట్లాడుతూ...ఇక్కడ ఆర్ యుబీ నిర్మాణంతో తమ ఇళ్లు కోల్పోవాల్సి వస్తుందని, తమకు తగిన న్యాయం చేయాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మీరందరూ ఎంతో కష్టపడి సంపా దించిన డబ్బులతో ఇళ్ళు నిర్మించుకున్నారని, మీ ఇళ్లకు నష్టం వాటిల్లకుండా, సాధ్యమైనంత వరకు స్థలాలు కోల్పోకుండా ఆర్ యుబీ నిర్మాణానికి స్థలం సేకరిస్తామని భరోసానిచ్చారు. గత 2 దశాబ్దాల కాలంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి తాము ఆర్ యుబి నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. దీని కోసమే గతంలో అనేకసార్లు రైల్వే, విద్యుత్, మున్సిపల్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిం చానని ఆయన చెప్పారు. ఆర్ యుబీ నిర్మాణానికి ప్రజలు అందరూ సహకరిం చాలని ఎమ్మెల్యే, స్థానికులకు విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో రైల్వే, ఇంజనీరింగ్, విద్యుత్, జలమండలి, జీహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

# గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవం







**మొదటి పేజీ తరువాయి :**

మార్కెట్ ప్రాంగణం అంతా సువిశాలంగా లేకపోవడంవల్ల,రైతులకు పూర్తిస్థాయిలో వసతులు లభించడంలేదని,రైతుల శ్రేయస్సు దృష్ట్యా చేవెళ్ళలో సుమారు 50 ఏకరాల స్థలాన్ని సేకరించి, ఇక్కడ ఉన్న మార్కెట్‌ను చేవెళ్ళకు తరలించే విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళుతామన్నారు. వాస్తవానికి ఇక్కడి మార్కెట్‌కు అధికంగా కూరగాయలు,పూలు,పండ్లు తీసుకువచ్చే రైతుల్లో అధికంగా చేవెళ్ళ,తాండూర్, వికారాబాద్,రాజేంద్రనగర్ నియోజకవర్గాలకు చెందిన రైతులే అధికంగా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం సరికొత్త నిర్ణయాలు తీసుకుని,మార్కెట్‌కువచ్చే రైతులకు తగిన వసతి సౌకర్యాలతోపాటు మంచి గిట్టుబాటు ధరలుకూడ లభించే విధంగా తమవంతు కృషి చేయాలన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ ఎంతో కష్టపడి ఈ పదవిని తెచ్చుకున్నారని,కష్టపడిన వారికి తప్పకుండ గుర్తింపు ఉంటుందన్నారు. శాసన మండలి ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తీర్చే పార్టీఅని, రైతుల సంక్షేమంకోసం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా,రైతు రుణ మాఫీ వంటి పథకాలు ప్రజల హృదయాల్లో గుర్తుండి పోతాయన్నారు. పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు వాగ్దాదాలను పూర్తిగా అమలు చేస్తున్న ఘనతకూడ రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఆయన చెప్పారు. రాజేంద్రనగర్ ఏమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ కష్టపడిన వారికి పూర్తిస్థాయిలో గుర్తింపు లభిస్తుందని, తలారి మల్లేష్ ముదిరాజ్ గత నాలుగేళ్ళుగా ఇక్కడి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికోసం ఎంతో కష్టపడితేనే, నేడు ఆయనకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డిగారు ఈ పదవిని ఇవ్వడమేగాక, మార్కెటి కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ పదవులను ముదిరాజ్ కులానికే కేటాయించిన ఘనతకూడ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో చేవెళ్ళ ఏమ్మెల్యే కాలే యాదయ్య,మఖ్తల్ ఏమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్,షాద్‌నగర్ ఏమ్మెల్యే శంకర్,కౌసర్‌మోహియుద్దీన్, మాజీద్‌హుస్సేన్,,పలువురు కార్పొరేషన్ చైర్మన్లు,మేయర్లు,జిల్లాల చైర్మన్లు,పార్టీ సీనియర్ నేత ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొని ప్రసంగించి, నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ పాలక వర్గంకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి తనమీద ఎంతో నమ్మకం,విశ్వాసంతో కేటాయి ంచిన పదవికి తాను ఏమాత్రం దుర్వినియోగం చేయకుండా, మార్కెట్‌కు వచ్చే రైతులకు పూర్తిస్థాయిలో తగిన వసతులు కల్పించి, మార్కెట్ కమిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పాటుపడతాన్నారు. ఇక్కడి మార్కెట్ ప్రాంగణం ఇరుకుగా ఉన్నందున,చేవెళ్ళ ప్రాంతంలో సుమారు 50 ఏకరాల స్థలంకోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల ఏమ్మెల్యేల సహకారం,రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవం త్‌రెడ్డి గారిని కల్సి విన్నవించుకుంటామన్నారు. నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎంతో చిత్తశుద్ధిగా పనిచేసి, మార్కెట్ కమిటీకి తగిన వన్నె తీసుకువచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. తనకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడానికి ఎంతో కృషి చేసిన వారందరికి తాను ఎంతో రుణపడి ఉన్నా నని,వారందరికి తాను పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తు న్నట్లు ఆయన చెప్పారు. అనంతరం ఆదర్శ రైతులకు నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం చేత మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముంగి జైపాల్‌రెడ్డి,కె. ఆశోక్ యాదవ్,వెంకటేష్ యాదవ్,వేణుగౌడ్, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి,పి. కృష్ణారెడ్డి,మహేందర్‌గౌడ్,పాపిరెడ్డి,ఆర్. నర్సింహ్మా,చల్లా నర్సింహ్మారెడ్డి,టి. కృష్ణతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి -నిరుపేదల పెన్నిధి

## లబ్ధిదారులకు చెక్కులు అందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకున్న వెంకటాపురం మరియు అల్వాల్ డివిజన్ కు చెందిన 11మంది లబ్దిదారులకు,నాలుగు లక్షల తొంబై నాలుగు వేల అయిదు వందల రూపాయలు విలువ చేసే సి.ఎం.ఆర్.ఫ్.చెక్కులను మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజ శేఖర్ రెడ్డి శుక్రవారం లబ్దిదారులకు తన చేతుల మీదుగా లబ్దిదారులకూ అందజేశారు.లబ్ధిదారుల వివరాలు: వెంకటావురం డివిజన్ కు చెందిన వెంకటేష్ గారికి 13,500మేరీ గారికి 38,500 రమా గారికి 60,000 అల్వాల్ డివిజన్ కు చెందిన గంగారం గారికి 52,000 శ్రీనివాస్ రావ్ గారికి 51,000 దినాకర్ గారికి 29,000 బాలయ్య గారికి 45,000 మౌనిక గారికి 25,500 పద్మా గారికి 60,000 వాసవి గారికి 60,000 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన కార్యాలయంలో సి.ఏ.ఆర్.ఎఫ్ కోసం ప్రత్యేక బృాఎందం పనిచేస్తున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా సి.ఎం.ఆర్.ఎఫ్ మరియు ఎల్ ఓ.సి లను ఇప్పించే విధంగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామని రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా అధికంగా లబ్ధి పొందిన నియోజకవర్గాలలో మల్కాజిగిరి ప్రథమ స్థానంలో ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ అనిల్ కిషోర్ శరణగిరి,రహ్మత్ ఖాన్ సురేష్ రజక తదితరులు పాల్గొన్నారు

# ఎస్.ఐగా పదోన్నతి పొందిన ఏఎస్ఐకి మాజీ జడ్పిటిసి సత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 17): కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న నిరంజన్ ఎస్.ఐగా పదోన్నతిపొందాడు. ఈ మేరకు కడ్తాల్ మాజీ జడ్పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ శుక్రవారం స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఎస్.ఐ గా పదోన్నతిపొందిన నిరంజన్‌ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాజీ జడ్పిటిసి మాట్లాడుతూ వృత్తిధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల్లో కీర్తించబడతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ సర్పంచ్ తులసి రాంనాయక్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, శారద పాండు, మాజీ ఏఎమ్‌సి డైరెక్టర్ లాయక్‌ఆలీ, నాయకులు మంగళపల్లి నర్సింహ్మా, శ్రీను, లక్ష్మణ్, రమేష్, సుదర్శన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన





మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 17) : డ్రోన్ సహయంతో పంట పొలాల్లో మందులను పిచికారి చేసే విధానాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ.. డ్రోన్ సహాయంతో మందులను పిచికారి చేయడం ద్వారా రైతులకు మందులు తక్కువ మోతాదులో ఖర్చు కావడం జరుగుతుందని అదేవిధంగా రైతులకు డబ్బులు ఆదా అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృపా శంకర్, తరునేందు సింగ్, ఏడిఏ సుజాత, ఏఈవో లింగస్వామి, కృషి విజ్ఞాన కేంద్రం బృందం చౌహన్,దిలీఫ్, కృపా, రత్నాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు మహాధర్నాలో పాల్గొన్న జల్‌పల్లి బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 17):ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయకుండా, రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా షాబాద్ మండలం హెడ్ క్వార్టర్ లో సబితా ఇంద్రారెడ్డి, పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దీక్ష కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ రైతు దీక్షలో పాల్గొనడానికి జల్ పల్లి మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు షర్ఫుద్దీన్ హమీద్, జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలనను సాగిస్తుంది

**– బీజేఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రావులకోల్ల నాగరాజ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 17) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలనను అందిస్తుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు రావులకోల్ల నాగరాజ్ అన్నారు. శుక్రవారం బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దీక్ష కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుతో కార్పోరేషన్ అధ్యక్షులు రావులకోల్ల నాగరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేస్తుందని అన్నారు. రైతు దీక్ష కార్యక్రమం చేపడితే అయినా కాంగ్రెస్ పాలకులకు బుద్ధి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలను అణచివేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. ఇలాంటి కుట్రలతో ప్రతిపక్షాలను భయపెట్టాలని చూస్తున్నారని, కానీ బీఆర్ఎస్ పార్టీ తప్పకుండా తిప్పి కొట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు పార్టీ నాయకులు సమిష్టిగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వీ.రాముడు యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరచేతిని అడ్డుపెట్టి సూర్య కాంతిని ఆపలేరు

- కూకట్‌పల్లి నియోజకవర్గంలో కేటీఆర్ సహకారంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి సున్నా
- ఉద్యమం నుంచి వచ్చిన నేతను తెలంగాణ ద్రోహులు ఏమి పీకలేరు
- కేటీఆర్‌పై ప్రభుత్వం రక్ష సాధింపు కేసులు
- ఇదేవిధంగా కొనసాగితే ప్రజల తిరుగుబాటు తప్పదు
- రేవంత్ సర్కార్ ఇదే ఫలితాలు కొనసాగిస్తే స్థానిక ఎన్నికల్లో పుట్ట గతులు ఉండవు
- బిఆర్ఎస్ సీనియర్ నేత నపారి చంద్రశేఖర్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని డిఆర్ఎస్ సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్ అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పై రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి వేధిస్తుందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ నేతగా, తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన ధీరుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా పనిచేసి తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి ఇనుమడింపజేసిన నేత కెసిఆర్ కుమారుడైన కేటీఆర్ ను తప్పుడు కేసులతో ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఉద్యమంలోనే సమైక్య వాదులను ప్రశ్నించి తెలంగాణ ప్రజలను మెప్పించిన యువ నేత కేటీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. కేవలం ఫ్రీ బస్సుతో సరిపెట్టారని అన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి.. మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు రేవంత్ రూ.30 వేలు బాకీ పడ్డారని.. రూ.30 వేలు ఇస్తేనే ఓటేస్తామని మహిళలు నిలదీయాలని అన్నారు. ఎన్నికలప్పుడు రూ.7600 కోట్లు రైతుబంధు వేసేందుకు తాము సిద్ధమైతే ఈసీకి లేఖ రాసి రైతు బంధును వేయనీయకుండా అడ్డుకున్నారన్నారు. యాసంగి పంట సమయంలో రైతుల కోసం రూ.7600 కోట్లు పెడితే.. రేవంత్ ప్రభుత్వం వచ్చాక నాట్లు వేసే సమయంలో కాకుండా.. పార్లమెంటు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రైతుల ఖాతాలో వేశారని విమర్శించారు. ఒక్కసారి మాత్రమే కేసీఆర్ ఇచ్చిన డబ్బులను రైతు భరోసా కింద వేశారని.. ఆ తరువాత రైతు భరోసా ముచ్చటే లేదన్నారు. ఖచ్చితంగా జనవరి 26న రైతులకు ఇస్తానన్న రైతు భరోసాను ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. అది కూడా రూ.12 వేలు కాదు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.15 వేలను రైతుల ఖాతాలో జమ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వానాకాలం పంటకు ఎగ్గొట్టిన రైతు బంధును కూడా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతుకు ప్రతీ ఎకరానికి రూ.17500 రూపాయలు రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఓటేయమని అడిగితే.. ముందు బాకీ తీర్చాకే ఓటు వేస్తామని గట్టిగా చెప్పాలని రైతులకు చెప్పారు. రైతులకు ఎకరానికి రూ.17500 బాకీ ఉంటే.. మహిళలకు సంవత్సరానికి రూ.30 వేల మేర రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి పచ్చి మోసగాడు అంటూ నపారి చంద్రశేఖర్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు.

## కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి సంక్రాంతి పండుగ శుభకాంక్షలు తెలిపిన మసా నిర్మాణ సంస్థ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సౌదీ అరెబియా రియాద్‌లోని ఎం.ఏ.ఎస్.ఏ.హెచ్. నిర్మాణ సంస్థ చైర్మన్ మహ్మద్ నయీమ్,మహ్మద్ అబ్దుల్ బారిల ప్రతినిధి బృందం సంక్రాంతి పండుగ సందర్భంగా సౌదీ అరెబియాకు విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికి, మర్యాద పూర్వకంగాకల్పి అతిథి మర్యాదలో భాగంగా వారికి పసందైన బోజన సదుపాయాన్ని కల్పించారు. అనంతరం మహ్మద్ నయీమ్,మహ్మద్ అబ్దుల్ బారిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మత సామరస్యానికి ప్రతీకగా నిలువడమేగాక, ,గంగా,జమున తెజిబ్ సంస్కృతి తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో ఉండడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డికి సంక్రాంతి పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ సాకారంలో ముఖ్య భూమిక పోషించిన ఘనత జైపాల్‌రెడ్డికే

– రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్...





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర,దేశ రాజకీయాల్లో మచ్చలేని వ్యక్తిగా, ముందు వరుసలో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ ఎస్. జైపాల్‌రెడ్డి నిలుస్తారని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. గురువారం నెక్లెస్ రోడ్డులోగల పి.వి. మార్గ్ స్ఫూర్తి స్థల్‌ల అధికారికంగా నిర్వహించిన మాజీ కేంద్ర మంత్రి ఎస్. జైపాల్‌రెడ్డి 83వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని జైపాల్‌రెడ్డి సమాధిపై పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. పాలమూర్ జిల్లా నివాసి అయిన మహానేత జైపాల్‌రెడ్డి పేరు పెట్టాలని ఆయన కోరారు. భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పాల్గొని ప్రత్యేకంగా జైపాల్‌రెడ్డి సమాధివద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమకాలిన భారత రాజకీయాల్లో మొదటగా నిలిచే గొప్ప రాజనీతిజ్ఞుడు,ఉత్తమ పార్లమెంటరీయన్ మంచి విలువలు,నిజాయితీగల గొప్ప రాజకీయ నాయకుడు మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డిఅని ఆయన శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి గీతారెడ్డి,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, కె. కేశవరావు,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి, ఎం.ఎల్.సి.లు జీవన్‌రెడ్డి, కోదండరాం,ఎం.పి.లు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటెల రాజేందర్,ఏమ్మెల్యేలు గడ్డం వివేక్,సుదర్శన్‌రెడ్డి,నలమాద ఉత్తమ పద్మావతి రెడ్డి,యశస్విని,జైవీర్‌రెడ్డి,కూనంనేని సాంబశివరావు, మందుల సామ్యూల్, మాజీ మంత్రి కె. జానరెడ్డి,మాజీ ఎం.పి. ఉండవల్లి అరుణ్‌కుమార్,కె.వి.పి. రాంచంద్రయ్య,డి.జి.పి.డా. జితేందర్,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మెట్రో ఎం.డి. ఎన్.వి.ఎస్.రెడ్డి,నాయకులు జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని జైపాల్‌రెడ్డి సమాధిమీద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు.



## శివ నామస్మరణతో ఆత్మశుద్ధి జరుగుతుంది గురుస్వామి కమ్మరి భూపాలాచారి





జిల్లేడు చౌదరిగూడ,జనవరి17(మెజర్ న్యూస్): శివ దీక్షలో శివ నామస్మరణతో ఆత్మశుద్ధి జరుగుతుందనీ గురు స్వామి కమ్మరి భూపాలాచారీ తెలిపారు. మండల పరిధిలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో శుక్రవారం కొందుర్గ్,పరిగి, కుల్కచర్ల, ఫరూఖ్ నగర్ మండలాలు చెందిన శివ స్వాములకు రుద్రాక్ష మాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జన్మల కన్నా మానవ జన్మ పవిత్ర మైనదని అన్నారు. భగవంతుణ్ణి సాక్షాత్కారం చేసుకోవడానికి చాలా అనువైన జన్మ కలందరూ భగవంతుని ఆరాధన చేసి ఆత్మశుద్ధి చేసుకోవాలని సూచించారు దీక్షా నియమాలను అనుసరించి మెలగాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల గ్రామాల శివ భక్తులు పాల్గొన్నారు.

## సూధిని స్మారక క్రీడాపోటీల విజేత జట్లకు బహుమతుల అందజేత

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 17): మాడ్గుల మండల కేంద్రంలో దివంగత కేంద్ర మాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్ క్రీడాపోటీలు ఏర్పాటుచేశారు. ఈ మేరకు క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమస్థానంలో రవి జట్టు, ద్వితీయస్థానంలో శరత్ జట్టులు నిలిచాయి. అదేవిధంగా వాలీబాల్ పోటీలలో ప్రథమ స్థానంలో రామకృష్ణ జట్టు, ద్వితీయస్థానంలో విష్ణు జట్టులు నిలిచాయి. గురువారం మాడ్గుల మండల కేంద్రంలో నిర్వహించిన సూధిని 83వ జయంతి సందర్భంగా ఆయా విజేత జట్లకు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డిలు టోర్నమెంట్ల నిర్వాహకులైన కాంగ్రెస్ నేత సూధిని శరత్‌రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సూధిని జైపాల్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని యువతకు క్రీడాపోటీలు ఏర్పాటుచేసిన శరత్‌రెడ్డిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# అవినీతిలో కూరుకుపోయిన పట్టణ ప్రణాళిక విభాగం

## సీతాఫల్‌మండి డివిజన్‌లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అక్రమ నిర్మాణాలపై కొరఢా ఝులిపించాల్సిన పట్టణ ప్రణాళిక అధికారులు మామూళ్ల మత్తులో అక్రమ సరదాలకు బాసటగా నిలుస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వెయ్యడానికి ప్రభుత్వం ఏ నియమ నిబంధనలు పెట్టినా ఆచరణలో సాధ్యం కాకుండా పోతుంది. మేడిబావిలో కళ్ళముందే బహుళ అంతస్తులు వెలుస్తున్న ఆ నిర్మాణాన్ని అడ్డుకట్ట వెయ్యడంలో విఫలమయ్యారు. కళ్ళముందే పేకమేడలా బహుళ అంతస్తులు వెలుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. స్లాబ్‌కు ఇంత అని రేటు నిర్ణయించి స్వయంగా అధికారులే కింది స్థాయి సిబ్బంది నిర్మాణాలను పర్యవేక్షిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతంలో ఇరుగు పొరుగు వారు అధికారులకు ఫిర్యాదు చేస్తే ముందుగానే ఆయా భవన నిర్మాణదారులతో కుమ్మక్కైన అధికారులు ఏ విధంగా అతిక్రమించాలో యజమానులకు నేర్పిస్తున్నారు. ఉచిత సలహాలిస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ రెండు చేతులా సంపాదిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న నిర్మాణాలు ఉన్నతాధికారులకు తెలియకపోవడం ఒక కారణమయితే, నిర్మాణదారులు మాత్రం స్థానికంగా ఉండే కొంతమంది బ్రోకర్ల అండతో కలిసి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారు. యిప్పటికైనా టౌన్‌ప్లానింగ్ ఉన్నతాధికారులు స్పందించి పరిమితులు నిర్మిస్తున్న నిర్మాణంపై అడ్డుకట్ట వెయ్యాలని స్థానికులు కోరుతున్నారు. సికింద్రాబాద్ పరిధిలో సీతాఫలమండి డివిజన్‌లోనే ఇన్ని అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయంటే మిగిలిన డివిజన్లలో పరిస్థితి ఏంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# సుచిత్ర బ్లూమింగ్‌డేల్ నృత్యాలయ విద్యార్థుల సందడి...!!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : బ్లూమింగ్‌డేల్ నృత్యాలయ(సుచిత్ర , స్ప్రింగ్‌ఫీల్డ్ కాలనీ) శిష్యబృందం బృందావన థిల్లాన నృత్యాంశాన్ని రవీంద్రభారతిలో ప్రదర్శించారు. నృత్యగురువు జాస్ఫిన్ శిష్యులు.. రియాన్సిక, రిషిక, మహాలక్ష్మిచ,పార్వతి,దేవశ్రీ తమ నృత్యప్రదర్శనతో సమ్మోహనపరి చారు. బ్లూమి ంగ్‌డేల్ నృత్యాలయ 2012లో ప్రారంభమైంది. జాతీయ,అంతర్జాతీయ పురస్కారాలను ఈ నృత్యాలయ బాలలు అందుకున్నారు. రెండుసార్లు ఇంటర్నేషన్ బుక్ ఆఫ్ రికార్డ్సులో ఈ సంస్థ చోటుచేసుకోవడం విశేషం!డా.సుజేంద్ర బాబు కళాపోషక అవార్డును అందుకున్నారు. నృత్యకళావాణి, నాట్యసరస్వతి, నాట్యదర్శిని, నాట్యకళామంజరి బిరుదులు అవార్డుల తో పాటు స్వర్ణ నంది పురస్కారాన్ని సంస్థ గురువులు, విద్యార్థులు అందుకోవడం నృత్యాలయ ప్రతిభగా చెప్పుకోవచ్చు!నృత్యమాల నాట్యకళ వెల్ఫేర్‌సొసైటీ ,సిరి ఆర్ట్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు, పురస్కారాల వేడుకలో బ్లూమింగ్ డేల్ నృత్యాలయ విద్యార్థులు సందడి చేసారు. పుర స్కారాలను అందుకున్నారు.

# మోడల్ లైబ్రరీగా తీర్చిదిద్దుతా

## త్వరలోనే గ్రంథాలయ నూతన భవనం నిర్మాణ పనులు ప్రారంభిస్తాం

## గ్రంథాలయ సంస్థ రంగారెడ్డి జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఎన్జీఓస్ కాలనీలోని శాఖా గ్రంథాలయాన్ని శుక్రవారం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎ. మధుసూదన్‌రెడ్డి సందర్శించి వసతులను పరిశీలించారు. దేశంలోనే అతి పెద్ద కాలనీగా ఉన్న ఎన్జీఓస్‌కాలనీ, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు అత్యధికంగా నివసించే వనస్థలిపురంలో ఉన్న గ్రంథాలయం అస్తవ్యస్తంగా ఉందని, గ్రంథాలయ నిర్మాణానికి స్థలం ఉన్నా కూడా భవన నిర్మాణంలో కొన్ని అడ్డంకులు ఉన్నాయని వాటిని తొలగించి ఇక్కడ అందరి కోసం అన్ని వసతులతో కూడిన లైబ్రరీని నిర్మించాలని కాలనీల వాసులు, కళాకారులు చైర్మన్‌కు వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు సిద్దంగా ఉన్నాయని ఎటువంటి ఇబ్బందులు ఉన్నా కూడా వాటిని తొలగించి ఇక్కడ అన్ని వసతులతో ప్రభుత్వ గ్రంథాలయాన్ని డీజిటల్ లైబ్రరీగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. సొసైటీ వారు అందించిన 4 వందల గజాల స్థలంలో శాసనసభ్యుల వారితో మాట్లాడి అన్ని రకాల వసతులతో కూడిన లైబ్రరీని మోడల్ లైబ్రరీ గా నిర్మించేందుకు కృషి చేస్తానని, ఈ ఉగాది లోపలే గ్రంథాలయ నిర్మాణ పనులు చేపట్టే విధంగా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా కాలనీల వాసులు, కార్యవర్గ సభ్యులు మధుసూదన్‌రెడ్డిని శాలుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథ పాలకురాలు శ్రీమతి పద్మ, రిటైర్డ్ లైబ్రేరియన్ కె. వీరప్ప, కాలనీల వాసులు వేముల. జైపాల్‌రెడ్డి, పి. వి.కె సోమయాజులు, సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, వి. హరిబాబు, పి. ప్రభాకర్‌రెడ్డి, యం.పి.ఎన్ వర్ధని, యం. వెంకటేశం, యం. ఓంప్రకాష్, జి. నవీన్‌కుమార్, విశ్వనాథం, సుధాకర్‌రెడ్డి, సాయికిరణ్‌గౌడ్ వెంకట్ రాజ్‌రెడ్డి, పూర్ణచంద్రారావు, కె. సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# భోలక్‌పూర్ డివిజన్ బిజేపీ అధ్యక్షునిగా రాజశేఖర్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః భోలక్ పూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షునిగా వి.రాజశేఖర్ ఎన్నికయ్యారు. ఎలక్షన్ రిటర్నింగ్‌అధికారి కాంతారావు ఈమేరకు ఓ ప్రకటనలో తెలిపారు. ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా ఉన్న రాజశేఖర్ 2001 నుండి బీజేపీ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. భోలక్‌పూర్‌లో బీజేపీ పటిష్టతకు మరింతగా కృషిచేయడానికి ఈ పదవి తనకు దోహదపడ్తుందని రాజశేఖర్ ఈమేరకు హర్షం వ్యక్తం చేసారు.ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ అగ్రనేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డి, పాతురికి క్షమాపణ చెప్పాలి



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : హామీలేమాయ్యాయని ప్రశ్నిస్తే మాజీ మంత్రి మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు పాతూరి సుధాకర్ రెడ్డి పట్ల,అసభ్యకరంగా ప్రవర్తించడం సిగ్గుచేటు అని కాటోన్మెంట్, శాసంసభ్యులు. ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.శుక్రవారం పాతూరి సుధాకర్ రెడ్డి నివాసానికి వచ్చిన ఆయన తన నైతిక మద్దతు ప్రకటించారు. బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెంట్ బిజెపి,మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు శైలజా హరినాథ్, మేడ్చల్ మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త,రాగం అర్జున్ హేమలత రెడ్డి, ప్రేమ్ దాస్ కానుగంటి, వంశీ గోలీకార్ మహేష్ వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి రోగులు ఆసుపత్రికి వచ్చేవారు ఇబ్బందులను ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితిపై మల్లారెడ్డిని అనేక అంశాలపై ప్రశ్నించారు. మేడ్చల్ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్డేట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేసిన పాతూరిని, సహనం కోల్పోయిన మల్లారెడ్డి అసహ్యం గా దూసించారని, మంత్రిగా మేడ్చల్ కు డిగ్రీ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కాలేజీ తదితర అభివృాఎద్ధిపై ఏం చేయలేదని నిలదీయడం జరిగిందన్నారు. దాంతో రెచ్చిపోయిన మల్లారెడ్డి ఒక ఎమ్మెల్యేగా ప్రజాప్రతినిధిగా ఉండి అసబ్య పదజాలంతో, అహంకారం, డబ్బు మదంతో తలకిక్కి మాట్లాడడాన్ని మరిచి అసహ్యం గా ఇష్టం వొచ్చిన బూతులు మాట్లాడడం, సభ్యసమాజం సిగ్గుతో తలవంచుకోవాలని శాసన సభ్యులు విమర్శించారు.గత 45 సంవత్సరాలుగా మేడ్చల్ జిల్లా సాధన ఉద్యమనికి సారద్యం వహించి, అన్ని రాజకీయ పార్టీలను సామాజిక సమస్యలను కలుపుకొని ఆరేడు సంవత్సరాల సుదీర్ కాలం పాటు దీక్షలు, ధర్నాలు వస్తారోకోలు బందులతో అనేక ఉద్యమాలతో మేడ్చల్ జిల్లా సాధించిన మేడ్చల్ స్థానిక సీనియర్ నాయకుడు, సమస్యలపై అధికార పార్టీల ప్రజా వ్యతిరేక పనులపై ప్రశ్నించిన పాతురి ని స్థాని క మేడ్చ ల్ ఎమ్మెల్యే మాజీమంత్రి మల్లారెడ్డి అసభ్య పదజాలంతో దూషించడం మేడ్చల్ జిల్లాను అవమానించి న మల్లారెడ్డి తక్షణమే భేషరతుగా పాతూరి సుధాకర్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

# నాట్యమయూరి ' సుకన్య ఎలిజబెత్ '!






నృత్యమాల నాట్యకళా వెల్ఫేర్‌సొసైటీ ,సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీద్రభారతిలో జరిగిన సంప్రదాయ సంక్రాంతి నృత్య సంబరాల్లో సుకన్య ఎలిజబెత్ (నిర్మల్, 8వ తరగతి చాణిక్య హైస్కూల్)తన శివనాట్యంతో విశేషంగా ప్రతిభ చాటింది. సుకన్య తల్లిదండ్రుల పేర్లు –ప్రియదర్శిని, ప్రేమ్‌కుమార్ .నృత్యగురువు అంజలిరెడ్డి( నృత్యాలయ నాట్య కళానిలయం),రవీంద్రభారతిలో నాట్యప్రదర్శన ఇవ్వడం తనకు ఎంతో ఆనందంగా ఉందని సుకన్య ఆనందం వ్యక్తం చేసింది. నృత్యమాల సంస్థ సుకన్యను ఆత్మీయంగా సత్కరించింది. నాట్యమయూరి,స్వర్ణనంది అవార్డును ప్రదానం చేసారు. **–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

# శ్రీ శ్రీ చిత్తరమ్మ తల్లి దీవెనలతో ప్రజల సంతోషంగా ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీ శ్రీ చిత్తరమ్మ తల్లి దీవెనలతో సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి చిత్తారమ్మ గుడిలో మహా గణపతి పూజలో పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ వేద పండితుల ఆశీర్వచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలకు వస్తున్నటువంటి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంతయ్య గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, బాలరాజు, నరసింహ, జి నరసింహ, ఇంద్రసేన గుప్తా, సత్యయ్య, శంకర్ రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, పెంటారెడ్డి, బుచ్చిరెడ్డి, గౌరిశెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి ప్రపత్తులతో సంకష్టహర చతుర్ధి హెూమం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :శుక్రవారం శ్రీ వినాయక స్వామి విశేషమైన రోజుసంకష్టహర చతుర్ధి సంధర్భంగా శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ మహాగణపతి ఆలయంలో ఆలయ ఈవో ఎన్ లావణ్య పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు చేసి సామూహిక గణపతి హెూమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెూమం చేయించుకునే భక్తులు,అర్చకులు,వేద పండితులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను మరిచిన, రాహుల్ గాంధీ: భారత జాతీయ లోక్ దళ్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : పార్లమెంట్ సభ్యులుగా ఇరువై అయిదు ఏండ్ల అనుభవం ఉన్న, జాతీయ కాంగ్రెస్, ప్రధాన నాయకులు, రాహుల్ గాంధీ ప్రజా సమస్యేలను పట్టించుకోవడం లేదని భారత జాతీయ లోక్ దళ్. జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు ఆక్షేపించించారు. శు క్రవారం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ, దేశ వ్యాప్తంగా, ప్రధానం గా పంజాబ్, హర్యానా రైతు లు, 45రోజులు గా నిరసనలు,ధర్నా లు చేస్తూ, ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తుంటే, వారి సమస్య తనకు పట్టనట్టు వ్యవహారిస్తున్న రాహుల్ గాంధీ, ఏవిధంగా పార్లమెంట్ సభ్యులుగా ఉన్నారో ప్రజలకు అర్ధం కాకుండా పోయిండజని పుల్లూరు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తి గత ఆరోపణలకు మాత్రమే పరిమితం అయిన ప్రతి పక్ష నాయకుడిగా విఫలం అయ్యారన్నారు. ఇకనైనా ప్రజా సమస్యల పరిస్కారం కోసం పార్లమెంట్ లో పోరాడాలని పుల్లూరు హితవు పలికారు.

## హైవే రోడ్డు ఫుల్ బిజీ



హయత్ నగర్, మేజర్ న్యూస్ః పండుగ సెలవులు ముగియ డంతో గ్రామాలకు వెళ్లిన ప్రజలు తిరిగి పట్టణానికి చేరుకుం టున్నారు. శనివారం నుంచి పాఠశాలలు ప్రారంభం కానుండడంతో శుక్రవారం రాత్రి వరకు కూడా హయత్ నగర్ పరిధిలోని హైవే రోడ్డు ఇలా ఫుల్ బిజీగా కనిపించింది. పెద్ద ఎత్తున వాహనాలు రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## హైదరాబాద్‌లో హైలైఫ్ ఎగ్జిబిషన్




సోమాజిగూడ/మేజర్ న్యూస్:హైదరాబాద్‌లో గ్రాండ్ ఫ్యాషన్ షోకేస్ %–% హైలైఫ్ ఎగ్జిబిషన్ తేదీ ప్రకటన ఈవెంట్ జనవరి 17న బంజారాహిల్స్ మార్ఫ్ మీడియా సెంటర్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి నటి రాశి సింగ్, మిస్ ఇండియా తెలంగాణ 2024 ప్రకృతి కంభం, తదితర ఫ్యాషన్ ప్రేమికులు, మోడల్స్ హాజరయ్యారు. హైలైఫ్ ఎగ్జిబిషన్ న్యూ ఇయర్ ఫ్యాషన్ స్పెషల్ మరియు ఫెస్టివ్ స్పెషల్ ఎగ్జిబిషన్గా నిర్వహించబడుతోంది. డిజైనర్ వేర్, ఫ్యాషన్ వేర్, జ్యువెలరీ, ఉపకరణాలు, ఇంకా మరిన్ని ప్రదర్శించబడతాయి. ఈ ఈవెంట్ జనవరి 31, 2025 నుండి ఫిబ్రవరి 2, 2025 వరకు %ఎ×జజ%–నోవాటెల్, హైటెక్ సిటీలో జరుగుతుంది. ప్రఖ్యాత మోడల్స్ ప్రకృతి కంభం, నటి రితికా చక్రవర్తి తదితరులు ఈ కార్యక్రమాన్ని అలంకరించనున్నారు.

## కౌకూరు క్రీడా మైదానం, అభివృద్ధి మైనంపల్లి హన్మంతు రావు చలువే


### మల్లి ఖార్జున్



ఆల్వాల్, మేజర్ న్యూస్ :మల్కాజ్గిరి మాజీ ఎం ఎల్. ఏ.. మైనం పల్లి హన్మంత రావు కౌకూరు అభివృాఎద్ధికి అత్యంత ప్రాధాన్యటానిచ్చి కృాఎషిచేశారాని ఎందుకు ఐ ఒరాంతావాసులం సదా రుణపడి ఉంటామని కౌకూరు కాంగ్రెస్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లిఖార్జున్ అన్నారు.భరత్ నగర్, ఆర్జికే కాలనీ వాసుల చిరకాల స్వప్నం ఎట్టకేలకు నెరవేరాబోతుందని, బహుళ క్రీడాలకు ఉపయోగకరంగా క్రీడా మైదానం రూవుదిద్దుకోనుందని తెలిపారు. క్రీడలు, ఫిట్నెస్కు జీవం పోసేందుకు అన్ని హంగులతో అనువైన స్థలాన్ని ఏర్పాటు చేయించారన్నారు. ఈ మైదానం బహుళ క్రీడలు మరియు వ్యాయామ కార్యకలాపాలకు కేంద్రంగా మారుతుందని, భరత్ నగర్, ఆర్. జి. కె. కాలనీ యొక్క గుర్తింవును దాని డైనమిక్ ఉనికితో వునర్నిర్వచించబడుతుందని వివరించారు..ఈ విజన్ని నిజం చేయడంలో అంకితభావంతో కృాఎషి చేసిన డీఈ మహేష్ , ఏఈ రవళి, వర్క్ ఇన్స్పెక్టర్ అఫ్రోజ్లకు మా హృాఎదయపూర్వక కృా ఎతజ్ఞతలు తెలువుతున్నామన్నారు. ఈ ప్రయాణంలో తిరుగులేని మద్దతు మరియు నిబద్ధత తో సహకరించిన కార్పొరేటర్ జితేంద్ర నాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలువుతున్నామని, అలాగే మేము అంతా .కలిసి, మా సంఘం కోసం ప్రకాశవంతమైన మరింత చురుకైన భవిష్యత్తును నిర్మించుకునేందుకు పాటుపడతామని అన్నారు.

# ఘనంగా..ఉర్సు ఉత్సవాలు

## -దర్గాను దర్శించుకున్న హిందువులు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి దర్గా హజరత్ అలీ జన్మదినం పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఇతర మత స్థులకు కూడా దర్గా అంతర్భాగంలోకి అను మతి ఉండటంతో స్థానిక హిందువులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పంజాబాబాను దర్శించుకున్నారు. పెద్దలు పిల్లి ఆంజనేయు లు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్,మౌలాలి డివిజన్ కంటెస్ట్ డ్ కార్పొరేటర్ పోతుల ఉమామహేశ్వరి వినోద్ యాదవ్ దర్గాను సందర్శించుకున్నారు. జూబ్లీ హిల్స్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పిల్లి మోహన్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి మౌలాలి దర్గాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీస్సులు అందచేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లోని శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం 108 రోజులు మాల ధరించి పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వామి భక్తుడు వెంకట్ రెడ్డి, ఖాదరయ్య (గురు స్వాములు) అయ్యప్ప స్వామికి ఇష్టమైన ఇరుముడి కట్టుకుని అయ్యప్ప స్వామి దివ్యదర్శనానికి బయలుదేరుతున్నారు. ఈ సందర్భంగా ఇరుముడి కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, ఆగం పాండు ముదిరాజ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, నాయకులు కుమార్ రెడ్డి, మహేందర్ రెడ్డి (మున్నా ), కమ్మెట కృష్ణ, గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీకి కొత్తగూడ గ్రామ వాసుల వినతి



కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ విలేజ్ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృఎద్ధి పనుల పై పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కొత్తగూడ విలేజ్ వాసులు మాట్లాడుతూ కాలనీలో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డు ను వేయాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపరచాలని, వీధి దీపాల వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే కొత్తగూడ విలేజ్ లో పర్యటిస్తానని, కొత్తగూడలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ వాసులు ఉట్ల దశరథ్, ప్రసాద్,కృష్ణ, శ్రీనివాస్, నరేష్, శ్రీహరి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్ నగర్ సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌కి వినతి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ బస్తీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృఎద్ధి పనులపై శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు. దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ బస్తీ వాసులు తన దృఎష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారుల దృఎష్టికి తీసుకువెళ్లి, పీఏసీ చైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో బస్తీలో నెలకొన్న వివిధ సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని, ఓంకార్ నగర్ బస్తీలో మంజీర మంచినీటి వసతిని మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్ , భాషా శివ , సురేష్ కుమార్ జంగయ్య, ఖాదర్ వల్లి,పెంటయ్య ,కిషన్ ,జనార్ధన్,సురేష్ ,మత్తయ్య ,ఎల్లప్ప , సిద్దు , ముగిలేష్, సిహెచ్ ప్రభాస్, సంపత్, ప్రభాస్,అఖిల్,భాస్కర్, సమ్మయ్య,యాదగిరి,సంతోష్ కుమార్, రవి,చోటారాం తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సియూ, పరిశోధన విద్యార్థి. రోహిత్ వేముల 9వ వర్ధంతి : వడ్లమూరి కృష్ణస్వరూప్

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, %ఎజఖ% రీసెర్చ్ స్కాలర్. డా.బి.ఆర్. అంబేద్కర్ వాది.దళిత బహుజన విద్యార్థి ఉద్యమం ధ్రువ తార,రోహిత్ వేముల చక్రవర్తి,9వ వర్ధంతి సందర్భంగా, శుక్రవారం దళిత బహుజన పార్టీ. కేంద్ర కార్యాలయంలో, ఆయన చిత్రపటానికి పార్టీ జాతీయ అధ్యక్షులు. సుప్రీం కోర్ట్ న్యాయవాది. వడ్లమూరి కృష్ణ స్వరూప్ పూల మాలలు వేసి కాండిల్ తో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో %ణ=%. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదని, దానిని ప్రశ్నించే గొంతుకై రోహిత్ వేముల యూనివర్సిటీ ల్లో, ప్రజాస్వామ్య లౌకిక సమతా వాతావరణం కోసం. ఎస్సి. ఎస్టీ. బీసీ, మైనారిటీ, దళిత బహుజన జాతుల విద్యార్థి లోకం ఎదురుకుంటున్న సమస్యలు పరిస్కారం కోసం.పోరాడుతూ న్న ఆయన పై సెంట్రల్ యూనివర్సిటీ అధికార యంత్రాంగం కక్ష పూరతంగా వ్యవహారించిందని వడ్లమూరి అగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర సర్కార్, బీజేపీ, %=ూా%,ఏబీవీపీ, %ఎూ% వంటి మనువాద రాజకీయ రాజ్యాంగ వ్యతిరేక శక్తులు, వారి సంస్థ లతో పోరాడిన రోహిత్ ఆక్రమంలోనే వారి కుట్రల కారణంగా మరణించిన పోరాట మేధావిని కోల్పోవటం విచారకరమన్నారు. తన త్యాగ మరణం ద్వారా అయినా దేశంలో కుల వివక్షత. అణిచివేత లకు వ్యతిరేకంగా ఎస్సి. ఎస్టీ. బీసీ సమాజం ఐక్యత పోరాటం నిర్వహిస్తారని రోహిత్ వేముల చక్రవర్తి ఆశించాడన్నారు. ఆ వీరుని ఆశయాలు సాధన కోసం కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమం లో దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (%ఐదూఖీ%) తెలంగాణ రాష్ట్ర కో. ఆర్డినేటర్ ఇటికాల గణేష్. రాష్ట్ర జాయింట్ కో. ఆర్డినేటర్ ఎమ్. రవీందర్ ముదిరాజ్,దళిత బహుజన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి. సుబ్బారావు, బేగరి సంక్షేమ సంఘము రాష్ట్ర అధ్యక్షులు పి. సుచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన జానపద నృత్య ప్రదర్శనలు







మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో గాంధీ శిల్ప బజార్ మేళా శుక్రవారంతో ముగిసింది. గత పది రోజుల నుండి శిల్పారామంలో నిర్వహిస్తున్న మేళాకు సందర్శకుల నుండి మంచి స్పందన వచ్చింది. సాయంత్రం హంపి థియేటర్ లో నేహా సింగ్ శిష్య బృఎందం కోలాటం, బిహు, లంబాడి, ఓయిలాట్టం, ఉత్తరాఖండ్ జానపద నృఎత్యం, సంబల్పూరి, భాంగ్రా, కావడి చిందు అంశాలను అనన్య, గుణశ్రీ, జోషిత, హిరణ్మయి, జాహ్నవి, అముక్త, లాస్య, సంహిత, వాణి, శ్రీలత, మౌనిక, అనిత, నైనా జానపద నృత్యాలను ప్రదర్శించి మెప్పించారు.

## పేదవాడి కలలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం
### జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణి వంటి పథకాల్లో భాగంగా ఈ నెల 16 నుండి 20 వరకు అధికారుల బృఎందం పర్యటించి అర్హులను గుర్తించే ప్రక్రియ మొదలైందని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో కోరారు. ఎలాంటి తారతమ్యాలు లేకుండా అర్హుల ఎంపిక జరిగే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోడం జరుగుతుందని, ప్రతి అర్హుడైన పేదవాడికి పథకం అందే విధంగా అధికారులు కృఎషి చేయాలని ఆశించారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే పలు హామీలను రేవంత్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. పేదవాడి కలలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని, వారి అభ్యున్నతికి పాటుపడే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు.

## ఏబిఆర్ మోహన్ రావుకు పితృ వియోగం
### –95 ఏళ్ళ అవ్వారు సాంబయ్య మృతి పట్ల పలువురు సంతాపం



జుబిహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర టీఎన్టియూసి ఉపాధ్యక్షులు ఏబిఆర్ మోహన్ రావు తండ్రి అవ్వారు సాంబయ్య గురువారం రాత్రి తుది శ్వాస విడిచారు. 95 ఏళ్ళ సాంబయ్య విలువలతో జీవించిన వ్యక్తి గా పలువురు పేర్కొంటున్నారు. మంచికి మారుపేరుగా అందర్ని కలుపుకుపోయే మనసత్వం గలవారు. నమ్మిన సిద్ధం కోసం పాటు పడే కుటుంబం ఆయనది. తన కుమారుడు ఏబిఆర్ మోహన్ రావు తెలంగాణ రాష్ట్ర టీఎన్టియూసి ఉపాధ్యక్షులు సేవలందిస్తూ ప్రతి ఏడాది ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి , టీడీపీ కార్యక్రమాలకు అన్నదానం ఏర్పాటు చేస్తూ, ఎన్టీఆర్ కుమారుడు రామకృఎష్ణను ముఖ్యాతిథిగా ఆహ్వానిస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత 10 ఏళ్ళు తెలంగాణ లో టీడీపీ లేకపోయినా టీడీపీ సైనికుడిగా, శ్వాస, ధ్యాస టీడీపీ ని భావించే ఏబిఆర్ మోహన్ రావు పార్టీ అభివృఎద్ధికి తండ్రి సూచనతో నడుస్తూ ఉన్నారు. ఇటీవల టీడీపీ సభ్యురాలు కూడా జూబ్లీహిల్స్ లో చేస్తూ అందరి మన్నన పొందారు. సాంబయ్య మృఎతి పట్ల టీడీపీ వర్గాలతో పాటు, సినీ వర్గాలు, స్నేహితులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. తండ్రి మృఎతి చెందడం తో నేడు జరగనున్న ఎన్టీఆర్ కార్యక్రమం కు దూరంగా ఉండక తప్పలేదు.

## హైటెక్ సిటీలో 'స్పిన్' ఎక్స్‌పీరియన్స్ స్టోర్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: లైఫ్స్టైల్ బ్రాండ్ 'స్పిన్' హైదరాబాద్ హైటెక్ సిటీలో తన తొలి ఎక్స్పీరియన్స్ స్టోర్ను ప్రారంభించింది. ఈ సందర్భంగా స్పిన్ ఫౌండర్ అవినీష్ జైన్ మాట్లాడుతూ ఈ స్టోర్ డబుల్ హైట్ లో అంతర్గత డిజైన్, ఆర్కిటెక్చరల్ లైన్స్, వార్మ్ న్యూట్రల్ కలర్స్ తో ఆకట్టుకుంటుందని తెలిపారు. ఈ స్టోర్ ప్రతి ఒక్కరికి సరికొత్త అనుభూతిని అందిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఇది కేవలం షాపింగ్ కోసం మాత్రమే కాదన్నారు. ఈ స్టోర్ వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించే విధంగా ఉంటుందన్నారు. ఈ స్టోర్లో 3,500 పైగా డిజైన్ చేసిన ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా స్కై హోమ్ బార్, సెంటర్ టేబుల్, నేటివ్ షెల్ఫ్ వంటి ఉత్పత్తులు ప్రధాన ఆకర్షణ నిలుస్తున్నాయని తెలిపారు. బిస్ట్రో అవుట్డోర్ కలెక్షన్.. ఎకో-ఫ్రెండ్లీ అల్యూమినియంతో తయారైన బోల్డ్ ఎంతో మన్నికైనవన్నారు. ఎకో కాలెక్టిబుల్స్.. పునర్వినియోగం చేసిన ఉడ్, లోహంతో తయారు చేసిన ఉత్పత్తులు కలవన్నారు. సినర్జీ కలెక్షన్.. సన్నని మెటల్, ఎకో ఫ్రెండ్లీ కలయికతో తయారైన డిజైన్స్ ఉన్నాయని తెలిపారు.రోజు వారీ అవసరాల కోసం వంద శాతం కాటన్ బౌహాస్ టేబుల్ లినెన్, పొడి పూలు, నీయాన్-రంగు సోయా వెక్స్ క్యాండిల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవి ప్లానెట్ కాన్షియస్ లివింగ్ పట్ల స్పిన్ అంకితభావాన్ని మరింత బలపరుస్తున్నాయని చెప్పారు. ఉత్పత్తులను అందరికి అందుబాటులో ఉంచడంలో భాగంగా కొత్త ధరలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ఈ ధరల సరళీకరణ ప్రతి ఒక్కరికీ మంచి డిజైన్ అందుబాటులో ఉంచాలన్న మా నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఉత్పత్తుల నాణ్యత, శిల్పకళపై ఎలాంటి రాజీ పడకుండా ధరలను తగ్గించామని చెప్పారు.

# శ్రీ కృష్ణదేవరాయలును ఆదర్శంగా తీసుకోవాలి

- సమాజ అభివృద్ధికి నిస్వార్థంగా సేవలు అందించిన శ్రీకృష్ణదేవరాయలు
- మహోన్నత మానవతా మూర్తి శ్రీకృష్ణదేవరాయలు
- తెలుగు భాషాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహోన్నత మానవతా మూర్తి
- ఆయన జన్మనిచ్చిన కులంలో పుట్టడం నా అదృష్టం
- భగవాన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పిఎస్ఆర్కే భగవాన్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: శ్రీ కృాష్ణదేవరాయ పాలన ఆదర్శనీయమని భగవాన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పీ ఎస్ ఆర్ కే భగవాన్ అన్నారు. శుక్రవారం శ్రీకృాష్ణదేవరాయలు జయంతి సందర్భంగా నిజాంపేట చౌరస్తాలో పి ఎస్ ఆర్ కే భగవాన్ ఆధ్వర్యంలో గతంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక స్ఫూహ గల మేధావులు, ఆలోచనపరులు, కావు సంఘం నాయకులు పాల్గొని శ్రీ కృాష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం భగవాన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పి ఎస్ ఆర్ కే భగవాన్ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అసమాన తలను రూపుమాపడానికి శ్రీ కృాష్ణదేవరాయలు చేసిన కృాషి ఎంతో గొప్పది అన్నారు. శ్రీకృాష్ణదేవరాయలను ఆదర్శంగా తీసుకుని నేటి పాలకులు వారి పరిపాలన కొనసాగిస్తే సమాజంలో ఆదర్శ నాయకులు అవుతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాద్ మహానగరంలోని నిజాంపేట చౌరస్తాలో శ్రీకృాష్ణదేవరాయల విగ్రహాన్ని ఆవిష్కరించినందుకు ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. తెలుగు భాష కోసం విశేష కృాషి చేసిన శ్రీకృాష్ణదేవరాయలను ఆ రోజుల్లో ఎంతోమంది ఆదర్శంగా తీసుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎవరైనా ఎంతకాలం బతికింది ముఖ్యం కాదని బతికినంతకాలం సమాజానికి మనం ఏం సేవ చేశామని విషయాన్ని గుర్తించాలని పి ఎస్ ఆర్ కే భగవాన్ అన్నారు. కార్యక్రమంలో లచ్చి బాబు, దుర్గాప్రసాద్, వెంకట్ రావు, రాము, వెంకటేశ్వరరావు, రాంబాబు, నరేంద్ర, శ్రీనివాస్, కౌశిక్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు విజేతలకు బహుమతి ప్రధానం చేసిన జి.కావ్య కిషన్ రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని రాంగోపాల్ పేట్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర సత్యనారాయణ(శ్రీకాంత్)ఆధ్వర్యంలో సింధుకాలనీ లోని వెంకట్రావు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్లో సంక్రాంతి రంగోలి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏబీవీ ఫౌండేషన్ అధ్యక్షురాలు జి.కావ్య కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ ముగ్గుల పోటీలో 54 మంది మహిళలు పాల్గొనగా ఇందులోని రంగవల్లి ని పరిశీలించిన అనంతరం అందులోనే ముగ్గురు విజేతల్లో ఎంపిక చేశారు. పోటీల్లోఎంపికైన మొదటి విజేత భాగ్యలక్ష్మి కి క్రాంప్టన్ మిక్సర్ గ్రైండర్, రెండో విజేత ప్రసన్న కుమారి కి బజాజ్ టూ సిలికాన్ రోస్టర్, మూడో విజేత దాక్షాయిని కి ఫిగాన్ స్టిన్లెస్ స్టీల్ ప్రెజర్ కుక్కర్ విజేతలకు కావ్య కిషన్ రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి చేతుల మీదకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొన్న మిగతా విజేతలకు కన్సల్టేషన్ బహుమతులు నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలలో ఉన్న సజనాత్మకత ను వెలికి తీసేందుకే ఈ ముగ్గుల పోటీలు నిర్వహించినట్టు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి ఉపాధ్యక్షుడు ఉపాధ్యక్షుడు సత్యనారాయణ (శ్రీకాంత్), స్వప్న, నిర్మల,కవిత,జయ, విజయలక్ష్మి, కోమల శర్మ, సందీప్ ఏనుగుల, నితీష్ బోలే తదితరులు పాల్గొన్నారు..

# రైతుల పక్షాన మణికొండ మున్సిపల్ నాయకులు...





మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 17)ః కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రైతులతో వ్యవహరిస్తున్న తీరుపై మోసపూరిత వాగ్దానాలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ చెవెళ్లే నియోజకవర్గంలోని షాబాద్ రైతుల పక్షాన చేస్తున్న దీక్షలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తలపెట్టిన జంగ్సైరన్కి రాజేంద్రనగర్ బిఆర్ఎస్ ఇంచార్జ్, యువ నాయకులు పట్లొళ్ల కార్తీక్రెడ్డి పిలుపుమేరకు మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ నాయకులతో కలిసి నెక్నాంపూర్ గవర్నమెంట్ పాఠశాల వద్ద ఏకీకృతమై కలిసి క ట్టుగా దీక్షకు బయలు దేరి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంభగళ్ల ధన్రాజ్, రూపారెడ్డి, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్రావు, ఉపేందర్నాథ్రెడ్డి, గోరికంటి విఠల్, సంగం శ్రీకాంత్, మాల్యాద్రి నాయుడు, ఆరీఫ్ మహమ్మద్, సుమనలిని, అన్ను, మంజూ, రేఖ, అనూష, గీతా, హరి, తిరుపతి,రవిసాగర్, బుద్దొలుబాబు, దీలిప్, భాను, శ్రీనివాస్చారితో పాటు పలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం

### సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి యాదయ్య



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 17): ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ పేరుతో రైతుల నుండి బలవంతంగా తీసుకున్నారని, వారికి న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. గ్రీన్పీల్డ్ రోడ్డుకు 330 ఫీట్లతో నిర్మాణానికి రైతుల నుండి సేకరించిన రైతులను శుక్రవారం లేమూర్, అగర్మియాగూడ, తిమ్మాపూర్ గ్రామాల రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... బహిరంగ మార్కెట్లో నాలుగు నుండి ఆరు కోట్లు పలుకుతుంటే ప్రభుత్వం 60 నుంచి 70 లక్షలు రైతులకు ఇచ్చి చేతులు దులుపుకుంటాన్నారని రోపించారు. రైతుల ఏకాభిప్రాయం లేకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా భూములను బలవంతంగా తీసుకోవడం సీపీయం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. రైతులకు అన్యాయం జరిగితే ప్రజాసంఘాలు, సీపీఎం పార్టీ చూస్తు ఊరకోదని రైతులకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శులు మధుసూధన్రెడ్డి, అంజయ్య, కుమార్, శ్రీనివాస్, బుట్టి బాల్రాజ్, శేఖర్, శివశంకర్, కవిత పాల్గొన్నారు.

## నాలా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు

★ఎస్ఎన్ డిపి నాలా పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ రహమత్ బేగ్





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 17):నబిల్ కాలనీలో జరుగుతున్న ఎస్ఎన్ డిపి నాలా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన జల్ పల్లి మున్సిపాలిటీ నబీల్ కాలనీలో జరుగుతున్నటువంటి నాలా పనులను మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్, మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాది, మహేశ్వరం ఎంఐఎం ఇన్చార్జ్ అహ్మద్ సాది, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రహమత్ బేగ్ మాట్లాడుతూ. నబీల్ కాలనీలో జరుగుతున్న ఎస్ఎన్ డిపి నాలా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోని, ప్రజల అందుబాటులోకి తేవాలని కోరారు. నాలా పనులు పూర్తయితే, ముంపు సమస్య నుండి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ ఇస్రాత్ ఆయేషా, కౌన్సిలర్లు అహ్మద్ కసాది,హస్సన్ షా, ఉమర్ భూమ్, మున్సిపల్ అధికారులు, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

## రైతులతో రెవెన్యూ అధికారుల సమావేశం



కందుకూరు, మేజర్న్యూస్ (జనవరి 17): ఔటర్ రింగ్రోడ్డు నుంచి ఫోర్త్ సిటీని కలుపుతూ నిర్మించడానికి తలపెట్టిన 300 పీట్ల గ్రీన్ ఫీల్డ్ రహదారికి భూసేకరణకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు శుక్రవారం మండలంలోని బేగరికంచ గ్రామ రైతులతో తహసీల్దార్ గోపాల్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న రైతులకు హైతుబద్ధమైన పరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ తారక్, ఆర్ ఐ యాదగిరి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సమస్యలకు శాశ్వత పరిష్కారం

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్




హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పెండింగులో ఉన్న మంజీర పైప్ లైన్ పనులను మంజూరు చేయాలని,హాఫీజ్ పెట్ ఫ్లైఓవర్ నుంచి హుడా కాలనీ వరకు మంజీర రోడ్డులో చేపట్టిన సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మున్సిపల్ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దిశనిర్దేశంలో అభివృాఎద్ధి పనులు పూర్తి స్థాయిలో చేపట్టడం జరుగుతుందని,మంజీర పైప్ లైన్ పనులతో ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపేవిధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వీరేందర్ గౌడ్,జనరల్ సెక్రటరీ కృాఎష్ణ ముదిరాజ్,కాలనీ సభ్యులు నారాయణ రావు,కృాష్ణ మూర్తి,ప్రసాద్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సాధన దిశగా ముందుకు సాగుతా

### తొండపు నరేంద్ర చౌదరి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతి నగర్ లో ఉన్న స్థానిక సమస్యలపైన పోరాడి సాధన దిశగా ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతామని తొండవు నరేంద్ర చౌదరి తెలియజేశారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా నిజాంపేట కార్పొరేషన్ లోని ప్రగతి నగర్ కు అధ్యక్షునిగా తొండవు నరేంద్ర చౌదరిని మరోసారి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించిన పార్టీ నాయకత్వానికి, స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, జిల్లా కన్వీనర్ మల్లారెడ్డిలు, అలాగే తన నియమకానికి మద్దతు తెలిపిన స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలకు కృాఎతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ఇచ్చిన ఈ బాధ్యతను అంతఃకరణ శుద్ధితో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృాఎషి చేస్తానని, కార్పొరేషన్ లో మునుముందు జరిగే ఎన్నికలలో విజయమే లక్ష్యంగా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి నాయకుల, కార్యకర్తల మద్దతుతో ముందుకు సాగుతానని తెలిపారు.

# ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంగా చేపూరి శంకర్

## శస్త్ర చికిత్స పొందుతున్న పేషెంట్‌కు రక్త దాతలను సమకూర్చిన సామాజిక కార్యకర్త

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంగా నిలుస్తున్నాడు మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్. అందులో భాగంగా తాజాగా ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రిలో శస్త్ర చికిత్స కోసం చేరిన పేషెంట్‌కు తన బ్లడ్ గ్రూప్‌కు సంబందించిన రక్తం దొరక్క పోవడంతో కుటుంబ సభ్యులు చేపూరి శంకర్‌ను సంప్రదించారు. స్పందించిన శంకర్ పేషెంట్‌కు కావాల్సిన ఓ నెగెటివ్ రక్తం రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకలో కూడా స్టాక్ లేక పోవడంతో నిరాశ చెందకుండా ఇద్దరి దాతల సహకారంతో రక్తదానం చేయించారు. సమయానికి సహకారం అందించిన శంకర్‌కు పేషెంట్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. సామాజిక కార్యకర్తగా తన వంతు సహకారం అందించానని సామాజిక సేవలో ఎంతో ఆనం దం కలుగుతుందన్నారు. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా సేవా కార్యక్రమాలు అందించాలని ఈ సందర్భంగా శంకర్ ఆకాం క్షించారు. కార్యక్రమంలో రక్త దాతలు అనంత వేణి కాలనీ సెక్రటరీ రాజేష్, షి యూష్ అగర్వాల్, సొసైటీ సభ్యులు అచ్యుత్ యోగిత తదితరులు పాల్గొన్నారు.




# పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### - జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి





హయత్ నగర్, మేజర్ న్యూస్ః పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామనిచ, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ లోని భవానీ నగర్ కాలనీ, మధుర నగర్ కాలనీ, శ్రీరామ్ హిల్స్ కాలనీల్లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి, కార్పొరేటర్, కాలనీ సంక్షేమ సభ్యులతో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో ప్రతిఒక్కరూ ఇంటి నుండి వాటర్ పైపులతో నీటిని వృథా చేయడం వలన నీటి వరద వస్తుందని, దాని వల్ల నీటి మడుగులు ఏర్పడి తద్వారా దోమలు ఎక్కువై డెంగీ, మలేరియా వంటి వ్యాధులతో డబ్బులు హాస్పిటల్ కు చెల్లించాల్సిన పరిస్థితి వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారన్నారు. పైప్ లతో అపార్ట్మెంట్ ఫ్లోర్లు, పార్కింగ్ ప్లేస్లు, ఇంటి ముందు రోడ్లను కడగరాదని, ఒక బకెట్ వాటర్, చీపురుతో ఉడుచుకొని మగ్గుతో నీటిని చల్లకోవాలని అలాగే చెత్తను ఖాళీ ప్లాట్లలో వేయరాదని స్వచ్ఛ ఆటోకు మాత్రమే వేసి పరిసరాల పరిసశుభ్రతకు పాటుపడాలని సూచించారు. బాబ్ కట్ సహాయంతో కాలనీ మొత్తం రోడ్లకి ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను చెత్త చెదారాలను తొలగించి, మన పరిసరాలను మనము పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కాలనీవాసులకు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు డీఈ నీలిమ, ఎస్ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, జవాన్ శ్రీనివాస్, శానిటేషన్ సూపర్ వైజర్ హమీద్, లక్ష్మణ, కాలనీ సంక్షేమ సభ్యులు పద్మారావు, ఆర్ వీకే వర్మ, సీత, వెంకటేశ్, నర్సింహా, బీరప్ప, కృష్ణ, రాజశేఖర్ చారి, బీజేపీ నాయకులు డివిజన్ అధ్యక్షులు మునగాల హరీశ్ రెడ్డి, పాతూరి శ్రీధర్ గౌడ్, యంజల్ జగన్, మాధవి, కర్నాటి మాధవి, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమంలో అవార్డును అందుకున్న హైదరాబాద్ జిల్లా డిపిఆర్ఓ ఎడి. అబ్దుల్ కలీం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని పెరెడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ రాష్ట్ర టూరిజం,భాషా సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్‌కు మంచి ప్రచారాన్ని నిర్వహించినందుకుగాను టూరిజం శాఖ చైర్ పర్సన్ డా. వెన్నెల గద్దర్ సెక్రెటరి స్మితా సబర్వాల్‌ల చేతులమీదుగా హైదరాబాద్ జిల్లా పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అబ్దుల్ కలీం ప్రత్యేకంగా అవార్డును అందుకున్నారు.

# తెలంగాణ రాష్ట్ర సంఘాల,బీసీ సంఘాల నాయకుల సమావేశం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కస్తూరి గోపాలకృాఎష్ణ జై బిసి జాతీయ అధ్యక్షుడు, చైర్మన్ ఆధ్వర్యంలో కొండాపూర్ బీసీ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ కార్యాలయంలో బీసీ తెలంగాణ రాష్ట్ర సంఘాల, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర బీసీ సేవాదళ్ అధ్యక్షుడు ఒంగూరు శ్రీనివాస్ యాదవ్, శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అడ్వకేట్ రమేష్ యాదవ్ , తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బి కృాఎష్ణ, శేరి లింగంపల్లి బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ టీఎన్జీవోస్ కాలనీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు మధుకర్ చారి, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి జంగం గౌడ్, కొండాపూర్ డివిజన్ అధ్యక్షుడు నీలం లక్ష్మీనారాయణ ముదిరాజ్, శ్రీనివాస్, ప్రభాకర్ యాదవ్ సమావేశ ంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాలకృాఎష్ణ మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో బీసీ చైతన్య రథయాత్ర చేపట్టడం జరుగుతుందని మొదటగా శేరిలింగంపల్లి నియోజక వర్గంలో తిరిగి ఆ తర్వాత బాధ్యతగా పది జిల్లాలలో చుట్టివచ్చి హైదరాబాద్ జిల్లా సహా మిగతా అన్ని జిల్లాలలో బీసీల రథయాత్రను చేపట్టి బీసీలను చైతన్యపరిచి ఏకం చేసి రాజ్యాధికార దిశగా తీసుకెళ్దామని అన్నారు. ఈ విషయంలో మేధావులు పెద్దలు బీసీ నాయకులు అందరూ సహకరించి బీసీ రథయాత్రను విజయవంతం చేయాలని బీసీలకు పిలువునిచ్చారు.